www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం 02.03.2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రిజకీయాలు, సామాజిక
అంశలపై అవగాహన ఉండి..
రియగల వెరికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



2లో

# నియోజకవర్గానికో ఏటీసీ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


- విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త
- ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడేషన్ పనులపై సీఎం ఆరా
- పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేయాలని సూచన
- అవసరమైన నిధులను వెంటనే అందించడానికి ప్రభుత్వం సిద్ధం
- కార్మిక శాఖ ఉన్నతస్థాయి అధికారుల సమీక్షలో సీఎం

### యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

## వెబ్‌సైట్ లాంచ్

తెలంగాణ పోలీసు కుటుంబాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు సంబంధించి వెబ్‌సైట్ https://yipschool.in ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ICCC)లో పోలీస్ స్కూల్ వెబ్‌సైట్‌తో పాటు సమగ్ర సమాచారంతో కూడిన బ్రోచర్‌ను విడుదల చేశారు.





# యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

- మార్చి 11 వరకు నిర్వహణ
- ఆలయ గోపురానికి బంగారు తాపడం
- అనంతరం మొదటి బ్రహ్మోత్సవాలు గర్భాలయంలోని స్వామికి
- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు

కలంజ్యోతి, యాదాద్రి భువనగిరి : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నేడు ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతాయి. ఆలయ గోపురానికి బంగారు తాపడం అనంతరం వచ్చిన బ్రహ్మోత్సవాలు ఇవి. ఈ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. మొదటిరోజు శ్రీ విష్వక్సేనారాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం పూజలు, వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదట గర్భాలయంలోని స్వయంభు నారసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.





## క్రీడా ప్రాంగణ బోర్డు తొలగింపుపై ఫిర్యాదు

కలంజ్యోతి, మల్యాల : మల్యాల మండలం ముత్యంపేట గ్రామ శివారులోని కొండగట్టు ప్రాంతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణ బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. ఈ ఘటనపై మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు శనివారం ఎంపీఓ ప్రవీణ్ తెలిపారు. ఈ ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నట్లు ఆరోపణలు రావడంతో చర్చనియాంశమైంది. దాంతో రెవెన్యూ అధికారులు, జీపీ సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించినట్లు తెలిసింది.

2 కలంజ్యోతి
ఆదివారం 02.03.2025



## ఏనుగు మల్లారెడ్డికి డాక్టరేట్

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** హన్మకొండ జిల్లా ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు మల్లారెడ్డికి ఢిల్లీ కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సామాజిక సేవ విభాగంలో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మల్లారెడ్డి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. వీర తెలంగాణ ప్రజావేదిక కన్వీనర్, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. 1997 లో 'వీర తెలంగాణ' ప్రజావేదిక ద్వారా హుస్నాబాద్ లో శంఖారావం పూరించారు. 2001 నుండి తెలంగాణ వచ్చేవరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా నమిలికొండ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ, మౌలిక వసతుల కోసం సొంతంగా రూ.6లక్షలు కేటాయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని 1 నుండి 5 తరగతులకు 2012 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మల్లారెడ్డి ప్రారంభించారు. మల్లారెడ్డి డాక్టరేట్ సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తు స్వీకరణ

### మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలో ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉర్దూ అకాడమీ సంచాలకులు, కార్యదర్శి ఆదేశాల ప్రకారం 2023 సంవత్సరానికి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు కోసం జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయులు ఈ నెల 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2025 ఫిబ్రవరి 20న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు ఫారం తగు నిబంధనలు, షరతులతో జతచేయబడినదని, ఆసక్తి గల అభ్యర్థులు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్ 5లో గల మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించి ఉచితంగా దరఖాస్తు ఫారం పొందవచ్చని, వివరాలకు 85558 41417 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



**కలంజ్యోతి, గీసుగొండ :** మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో.. నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాసం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాడి శివ అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారన్నారు. ప్రతిరోజూ ఐదుసార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకమన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులం దరికీ రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గానికో ఏటీసీ

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం శుభ వార్త చెప్పింది. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్స్ (ఐటీఐ) ను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా తీర్చిదిద్దుతున్న పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడేషన్ పనులపై ముఖ్యమంత్రి.. కార్మిక శాఖ ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న ఏటీసీలు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో తప్పనిసరిగా ఒకటి ఉండేలా చూడాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని చేయాలని, ఐటీఐలు లేని కేంద్రాల్లో కొత్తగా ఏటీసీలను



ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏటీసీల్లో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను అధికారులు వివరించగా, సిబ్బంది నియామకాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులను వెంటనే అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అలాగే గిగ్, ఫ్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ విషయంలో పూర్తి స్థాయి అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జన ఔషధీ పరియోజనపై అవగాహన ర్యాలీ




**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రజలకు నాణ్యమైన బ్రాండెడ్ మందులను సరసమైన ధరలకు అందించడానికి 2015 లో ఏర్పాటు ప్రధానమంత్రి జన ఔషధి ద్వారా జనరిక్ మందులను సరఫరా చేస్తున్నామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జనరిక్ ఔషధాల యజమానులు మందులపై అవగాహన కల్పిస్తూ కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ తీశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ హాజరై, మాట్లాడారు. ప్రజలలో విస్తృతమైన ప్రచారాన్ని కల్పించి ప్రజలు జనరిక్ ఔషధాల వినియోగించేలా అవగాహన కల్పించడం, దయాబెటిస్, బీపీ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులకు వాడే మాత్రలు సరసమైన ధరలకు, అతి తక్కువ ధరలకే నాణ్యమైన మందులు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని దీనివలన వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంఓ సత్యనారాయణ, సీహెచ్ఓ శ్రీధర్, హెచ్ఈఓలు రాంకుమార్, శ్రీధర్ రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్స్ భూమేశ్వర్, శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్, మురళి ఇందీవర్ శ్యామ్, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

### కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు కాలనీ అభివృద్ధి కోసం శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.



పలు వినతులు స్వీకరించిన హన్మంత్ వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తిచేయాలి

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :**

లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 2020లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల శాఖ ఏఈలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన, ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పరిరక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ 2020 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు రెవెన్యూ రికార్డులను సరి చూసుకోవాలన్నారు. అర్హత గల వారికి ఎలాంటి నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలోని ఆస్తి పన్ను బకాయిలను 100 శాతం వసూలు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలం అయినందున గ్రామాలలోని ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. . అనంతరం పంచాయతీ శాఖకు సంబంధించిన డైరీ2025ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ జనరేషన్ వార్షికోత్సవం

**నా తెలంగాణ, నల్గొండ :**

విద్యార్తులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్ప్లాష్‌బీఐ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రిన్సిపాల్ ప్రొడెక్ట్ మేనేజర్ సౌజన్య శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యం అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని న్యూ జనరేషన్ ఉన్నత పాఠశాల వార్షిక వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సౌజన్య శ్రీనివాసరెడ్డి.. ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు తన వంతుగా విద్యానందిస్తూ తక్కువ ఫీజులతో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం తీరు అభినందనీయమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జానకీరాం రెడ్డి, కరస్పాండెంట్ అలక జానకీరాంరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయినులు మేరీ, పుష్పలత, చైతన్య, సునిత, స్వప్న, లిఖిత, రేణుక, విజయలక్ష్మీ, షగుఫ్తా, అఫ్సా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# కంఠ మహేశ్వరుడికి పూజలు

**కలంజ్యోతి, గీసుకొండ :** వరంగల్ జిల్లా ఎల్కుర్తి హవేలీలో కంఠ మహేశ్వరస్వామిని గౌడ్ కులస్తులు దర్శించుకున్నారు. అనంతరం మాలధారణ చేశారు. మొదటి రోజు గౌడ కుల బంధువులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు లింగాపురం విద్యార్థులు



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా లింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు బూర మానస, మైదం గీతాంజలి ప్రతిష్టాత్మక నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు దేశవ్యాప్తంగా స్కాలర్షిప్ పరీక్షలను నిర్వహిస్తారు. ఈ విద్య సంవత్సరం నవంబర్ లో నిర్వహించిన పరీక్షలో ఇద్దరు విద్యార్థినులు ఉత్తీర్ణులై స్కాలర్షిప్ పొందడానికి అర్హత సాధించారు. సంవత్సరానికి రూ.12వేల చొప్పున మొత్తం రానున్న నాలుగు సంవత్సరాలకు ఒక్కొక్కరికి రూ.48 వేల స్కాలర్షిప్ ను పొందబోతున్నారు. పరీక్షలో ప్రతిభ చాటినందుకు గానూ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయ బృందం ఇంద్రకరణ్ రెడ్డి, సురేష్, రమణయ్య, జయశ్రీ, పరమేశ్వర్, పద్మ, వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సలీంని మండల విద్యాధికారి సరళ అభినందించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత, గ్రామ ప్రముఖులు పాఠశాల విద్యార్థుల విజయాన్ని దానికి కారణమైన ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.



# మాదిగ అమరులకు ఘన నివాళి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరులకే వర్గీకరణ ఘనతను అంకితం చేస్తున్నామని ఆ సంఘం నాయకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ, గ్రామాల్లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభలను జరపాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కడారి ప్రభాస్, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాడుగుల అశోక్, కొడముంజ మహేందర్, నాయకులు ఐలపాక స్వామి, ఎమ్మార్పీఎస్ మహిళ మండల అధ్యక్షురాలు వేల్పుల పాపక్క, ఏల్తూరి ప్రేమ్ కుమార్, తూముల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష కిట్లు

### పంపిణీ చేసిన హెల్పింగ్ హార్ట్ సొసైటీ


**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో శనివారం విద్యార్థులకు పరీక్ష కిట్లను హెల్పింగ్ హార్ట్ సొసైటీ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్యాడు పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్స్, వాటర్ బాటిల్స్, జియో మెట్రిక్ బాక్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. స్పాన్సర్షిప్ చేసిన శ్రీనివాస్, సయ్యద్, సాజిద్ కు ధన్యవాదాలు తెలిపారు. 10వ తరగతితో అత్యధిక మార్కుల ప్రతిభ సాధించిన వారికి నగదు బహుమతి కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రారెడ్డి, సాత్విక, యూత్ అధ్యక్షులు రాయి విగ్నేష్, సత్యనారాయణ, నగేష్, ప్రమోద్, మోహన్, ప్రేమ్ చందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సూరారం జిమ్ వేణు జన్మదిన వేడుకలు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** సూరారం యూనివర్సల్ జిమ్ ప్రొప్రైటర్ వేణు జన్మదిన వేడుకలు మిత్రుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన మిత్రులతో యూనివర్సల్ జిమ్ లో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ఎప్పటికి ఇలాగే కలిసి నిర్విరామంగా కృషి చేస్తున్న మిత్రుడు వేణుయాదవ్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తన కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సూరారం ఎరకల్ రాజు, నాని, చిన్న, బోరంపేట్ రాజు, డాన్ హన్మంత్, పృధ్వి, సాయి, సుగ్రీవ్, రమేష్ నాయుడు, రాజుగౌడ్, భాస్కర్, మణి, రమేష్, శివ, శ్రీకాంత్, శేఖర్, విజయ్, పెంటయ్య రాజ తదితురులు పాల్గొన్నారు.


## మానవత్వం చాటిన కానిస్టేబుల్



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** బ్లూ కోట్ కానిస్టేబుల్ పరికి వెంకటేశ్వర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా వెంకటేశ్వర్లు ముల్కనూరు మహిళా సహకార డెయిరీ దగ్గర పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మహిళ రోడ్డు పక్కన సొమ్మసిల్లి పడిపోయి ఉంది. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం 108 లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రురాలి వద్ద ఉన్న సంచిలో ఆధార్ కార్డు వివరాల ప్రకారం మైలారం అలివేల పేరుతో మహబూబ్ నగర్ జిల్లా, గోపాల్ పేట మండలం, కొంకలా పల్లె గ్రామం చిరునామా ఉంది. ఆధార్ కార్డు చిరునామా ఆధారంగా అక్కడి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిస్తామని ముల్కనూర్ ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. సకాలంలో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించిన కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు.

# యూడీఐడీ జనరేట్ చేయాలి

### సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్





**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రతి దివ్యాంగులకు యూడీఐడీ నంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ, సోలార్ పవర్ ప్లాంట్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదలు యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ చేయాల్సి ఉంటుందన్నారు. సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ, బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూడీఐడీ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడీఐడీ కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూడీఐడీ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆస్పత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలన్నారు. నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ కార్డు జనరేట్ చేయాలని చెప్పారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్నచిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ రఘువరుణ్, ఆర్ఎంఓ సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** జిల్లాలో ఈ నెల 5 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య లతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ వి ద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, తాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, ఆర్టీసీ బస్సు సర్వీస్, వైద్యసేవలు అందుబాటులో ఉండేట ట్లు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహిం చేందుకు ముఖ్య పర్యవేక్షకులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



Cinema
కలంజ్యోతి
ఆదివారం 02.03.2025



# రీఎంట్రీకి రెడీ

అచ్చ తెలుగు అమ్మాయి రంభ 90వ దశకంలో టాలీవుడ్ ను షేక్ చేసింది. అందంతో పాటు తన నటనతో అభిమానులను మైమరపించింది. అగ్ర హీరోలందరి సరసన నటించింది. తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగింది. బాలీవుడ్ లో సైతం మెరిసింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని లైఫ్ లో సెటిల్ అయిపోయింది. సినీ పరిశ్రమకు రంభ దూరమైనా ప్రేక్షకులు ఆమెను ఇప్పటికీ మర్చిపోలేదు. అప్పటితరం ప్రేక్షకులలో ఎంతో మందికి ఇప్పటికీ రంభ ఫేవరెట్ హీరోయిన్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అలాంటి రంభ ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా రంభ మాట్లాడుతూ... సినిమా అనేది తన ఫస్ట్ లవ్ అని తెలిపింది. సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు ఇది సరైన సమయంగా భావిస్తున్నానని చెప్పింది. ఒక నటిగా ఛాలెంజింగ్ రోల్స్ చేసేందుకు ఇది కరెక్ట్ టైమ్ అని తెలిపింది. పర్ఫామెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్లు చేస్తూ ప్రేక్షకులకు అర్థవంతమైన రీతిలో కనెక్ట్ కావాలనుకుంటున్నానని చెప్పింది.